**గొడ్డలిపెట్టు** మూగజీవానికి ఎదురుచూడని సంఘటన. కొన్నింట అది మరణదండనే అయినా, కొన్నింట మాత్రం కాదు. కొన్ని వసంతాంపాటు మూడు పువ్వులూ ఆరు కాయలూ కాసిన మాను మొదలంటా కూల్చివేయబడినా, మొదల్లో మిగిలిన జీవం పర్వశకి నీ కూడదీసుకుని నూతనజీవితం ప్రారంభిస్తుంది. దాని బ్రతుకు దుర్భరమే అయినా నిరర్థకం మాత్రం గాదు. మోడు చిగురించి, చిలవలు పలవలై ఒకనాటి తన వైభవాన్ని తిరిగి పొందుతుంది. గొడ్డలిపెట్టు పరకృతాపరాధం కాని స్వయంకృతాపరాధం కాదు.

మానవుల జీవితాల్లో కొన్ని సంఘటనలు కొందరి జీవితాలకు గొడ్డలిపెట్టులే. తార్కాణంగా, అతను ఆమెను ప్రేమించాడు; ఊహాసౌధాలు నిర్మించుకున్నాడు; శైలా తండ్రిలాంటివాడు, ఆ ప్రేమను మొదలంటా నరికి పారేశాడు. ఫలితంగా అతడు బలిగావచ్చు; పిచ్చివాడుగా జీవితశేషాన్ని గడపావచ్చు; లేదా మరో జీవితాన్ని నిర్మించుకోవచ్చు. మరో ఉదాహరణగా, ఆమె అతన్ని ప్రేమించింది; నమ్మి తన్ను తాను అంకితం చేసుకుంది; మోసపోయింది. ఫలితంగా, ఆత్మహత్య కావించుకోవచ్చు; పిచ్చిదై పోవచ్చు; లేదా నిగూఢంగా గతాన్ని కడుపులో దాచుకొని మరో వ్యక్తి సాహచర్యంలో భారంగా జీవితశేషాన్ని గడపవచ్చు. ఏది ఏమైనా అతని విషయంలో 'శైలా తండ్రి', ఆమె విషయంలో 'అతడు' అపరాధులే కాని, అది వారి స్వయంకృతాపరాధం మాత్రం కాదని న్యాయదృష్టితో పరిశీలించినవారెవ్వరైనా ఒప్పుకోక తప్పదు. మరొక్క సంగతి. అట్టి దురదృష్టానికి గురిఅయి, బలిగాక మిగిలిపోయి, వక్రించిన జీవితపంథాలోకి జీవితాన్ని మళ్ళించుకున్నవారు, వారాశించిన ఔన్నత్యాన్ని మాత్రం చేరుకోలేరు. అట్టి పాత్రలు ఉదాత్తమైనవిగా పరిగణింపబడడం కూడా అరుదు.

ఇప్పుడిప్పుడే యౌవనదశలో అడుగిడుతూన్న రాజారావు లోకాన్ని కొంచెం కొంచెం గ్రహిస్తున్నాడు. తన తండ్రి ప్రతిరోజూ తన తల్లి ఫోటో ముందు రాల్చే కన్నీటి విలువ తన కిన్నాళ్ళూ తెలియలేదు. తన ముక్కుపచ్చలారకుండానే తన తల్లి గతించిందట. నాటినుండి నేటవరకు పువ్వుల్లో పెట్టి పెంచాడాయన. ఇన్నాళ్ళూ ఆయన త్రాగుబోతుతనాన్ని లోలోపల గర్హించాడు తను! భార్యావియోగాన్ని భరించలేక, తాత్కాలిక శాంతి కోసం—ఆయన ఈ వ్యసనానికి గురిఅయి ఉంటాడని ఇప్పుడు తన ఆత్మ ఆమోదించింది. నేటి తన తండ్రి దురవస్థకు జాలిపడుతున్నాడు రాజారావు. ఆయన కోలుకుంటాడా? రాజారావు కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి. తదేకంగా తండ్రి ముఖంలోకి చూస్తూ కూర్చున్నాడు. వయస్సుకు మించిన వృద్ధాప్యం కనిపించిందా ముఖంలో. వ్యథాపూరిత రేఖలు శాశ్వతంగా స్థావరమేర్పరచుకొన్నాయి ఆ ముఖకవళికల్లో.

కళ్ళు తెరిచాడు సుబ్బారావు. ఎదురుగుండా విచారవదనుడై ఉన్న కుమారుణ్ణి చూసిన ఆయన కళ్ళల్లో నీళ్ళు నిండాయి.

"ఏం కావాలి, నాన్నా?"

"ఏమీ అక్కర్లేదు, బాబూ. నా ప్రాణాలు ఆశ్చే రోజులు నిలుస్తాయని నమ్మకంలేదు. నేటివరకు నీవు కోరినవన్నీ ఇవ్వగలిగాను. కాని నీకోసం ఏమీ మిగల్చలేకపోయాను. నేను గతిస్తే నీ భవితవ్యమేమిటని ఎన్నడూ ఆలోచించలేదు నాయనా."

"మీరలా అధైర్యపడకండి, నాన్నా. తప్పక మీకు ఆరోగ్యం చేకూరుతుంది."

"అది నీ అదృష్టం, నాయనా! కాని ఆ నమ్మకం నాలో సన్నగిలుతూంది. పోయేముందు నీకో ఆశ్రయాన్ని చూపిస్తాను. నే చెప్పేది సావకాశంగా విను. నా చిన్నతనం గూర్చి నీ కెన్నడూ చెప్పలేదు. కడు పేదవాణ్ణి. మీ తాత నా చిన్నతనంలోనే కాలం చేశాడు. నా తల్లి ఊడిగంచేసి నన్ను పెంచింది. ఆమె చెమటోడ్చి ఆశలన్నీ నా పైనే కేంద్రీకరించి, నేను పైకి రావాలనే కాంక్షతో నన్ను చదివించింది. బుద్ధిగా చదువుకునేవాణ్ణి. క్లాసులో ఫస్టు మార్కులన్నీ నావే. ఆ రోజుల్లో హైస్కూలు చదువులే పెద్ద చదువులు. నేను స్కూలు ఫైనలు చదువుతూ ఉండగా నా తల్లి తన కోర్కెలు తీరకుండానే మరణించింది. నేను చదువుకు స్వస్తి చెప్పాలి తప్ప గత్యంతరం లేదు. ఉపాధ్యాయులందరివద్ద కడసారిగా సెలవు తీసుకుందామని స్కూలుకు వెళ్ళాను. నా పరిస్థితికి వారంతా జాలిపడ్డారు. స్కూలు ఫైనలు పూర్తిచేయడానికి తామంతా చేయూత ఇస్తామనీ, విచారపడవద్దనీ నన్నూరడించి ప్రోత్సహించారు. స్కూల్లో చందాలెత్తారు నాకోసం. అప్పటివరకు నా తోటి విద్యార్థులకు నా పేదరికం తెలియదు. నా క్లాసుమేటు ఒకామె జిల్లాకలెక్టరుగారి కుమార్తె. ఆమెకు నాపై జాలి కలిగింది. నన్ను వారింటికి తీసికెళ్ళింది. నా గురించి తన తండ్రికి తెలియపరిచి సాయపడమని కోరింది. ఆమె తల్లితండ్రులకు ఒక్కతే కుమార్తె. ఆమె మాట కాదనేవారెవరూ లేరు. ఆమె సహాయంతోనే నేను ఇంటర్మీడియేటు వరకూ చదివాను. ఆమె దయవల్లనే ఈపాటివాణ్ణి అయినా కాగలిగాను. ఆమె ప్రస్తుతం ఎక్కడున్నారో నాకు తెలియదు. గాని, ఆమె శ్రీ ఎ. ఎస్. రంగధామ్‌గారని — ఆయనా జిల్లాకలక్టరేనట—వారి భార్య. పెద్ద హోదాలో ఉన్నవారు. ప్రయత్నిస్తే తెలుసుకోలేకపోవు. నీవు తప్పకుండా ఆమెను కలువు. ఈ ఉత్తరాన్ని ఆమెకు అందజెయ్యి" అంటూ ఓ కవరు అందించాడు సుబ్బారావు.

"నాన్నా!"

"ఆమె నీకు తప్పకుండా సహాయపడతారు. నీ భవిష్యత్తును తీర్చిదిద్దవచ్చు. నాకా నమ్మకముంది. జాగ్రత నాయనా, పెద్దవారు వారు. మర్యాదగా మసులుకో. నీవు తప్పకుండా ప్రయత్నించి ఆమెను కలుస్తానని నా చేతిలో చెయ్యివెయ్యి."

"అలాగే నాన్నా" అంటూ సుబ్బారావు చేత చెయ్యి వేశాడు రాజారావు.

అంతలోనే దగ్గుతెర ముంచుకువచ్చింది. ఉక్కిరిబిక్కిరి అయ్యాడు సుబ్బారావు. డాక్టరుకోసం రాజారావు పరిగెత్తవలిసిన అవసరం లేకుండానే అనంతంలో లీనమయ్యాడు. బావురుమన్నాడు రాజారావు. ఆ అధ్యాయం అంతటితో ముగిసింది.

తండ్రి కోరికపై రాజారావు శ్రీ రంగధామ్‌గారిని గురించి అన్వేషించగా వారు రెండేళ్ళక్రితమే మరణించారనీ, వారి భార్య ప్రస్తుతం విశాఖపట్నంలో డాబా గార్డెన్‌లో నివసిస్తున్నారనీ తెలిసింది. విశాఖపట్నం చేరాడు.

ప్రశాంతంగా ఉంది ఆ ఇంటి వాతావరణం. భయం భయంగా గేటువద్ద తచ్చాడుతున్నాడు రాజారావు ఎవరైనా కనిపిస్తారేమోనని. అర్ధగంట గడిచేవరకూ ఎవ్వరూ బైటనుండి లోపలికిగాని, లోపలినుండి బయటికిగానీ పోలేదు; రాలేదు. ఆ తరవాత చాకలికాబోలు ఉదికిన బట్టలు తీసుకొని లోపలికి వెళుతూంటే వాణ్ణి బ్రతిమాలి, అమ్మగారికి ఈ ఉత్తరం అందజేయమని ఇచ్చాడు రాజారావు.

"అమ్మా, ఈ ఉత్తరం తమ కిమ్మని ఇచ్చాడు గేటుకాడ నిలబడ్డ కుర్రోడు."

'ఉత్తరమా? . . . తనకా?' . . . ఆశ్చర్యం ముంచెత్తిందామెను. అందుకుని గబగబా విప్పింది.

"శ్రీమతి రంగధామ్‌గారికి,


బాల్యస్నేహితుని ఆశీస్సులు. మీరు, మీ శ్రీవారు, మీ పిల్లలు సర్వదా క్షేమంగా ఉండాలని కోరుతాను. మరణశయ్యపై ఉండి నా కుమారుని నిరాధారునిగా వదిలి వెళ్ళేముందు, చిన్ననాడు నాకు సహాయపడిన మీరు మనస్సులో మెదిలారు. పి. యు. సి. వరకు చదివించాను. ఇంతలో నాకు ముంచుకు వచ్చింది. గుమాస్తాగా వాడి భవిష్యత్తు కొరకేమీ మిగల్చలేకపోయాను. నా భార్య నాకు కడసారిగా వ్రాసిన ఉత్తరం మీకు పరిచితమే గదూ! ఆ ఉత్తరాన్ని నేటివరకూ నా తలగడలోనే దాచుకొని, వీలైనప్పుడల్లా చదువుకొంటూ ఆమె నా చెంతనున్నట్లే భావిస్తూ శేషజీవితాన్ని ఇంతవరకూ లాక్కువచ్చాను. నా బాబులో నిత్యం ఆమెను చూడగల్గుతున్నాను. ఆమె కోర్కె ప్రకారం నా బాబుని కళ్ళలో పెట్టుకొని పెంచాను నా శక్తివంచన లేకుండా. నాకూ అవసానదశ వచ్చింది. నేనూ లేకుండా పోతున్నాను. ఆమే లేకుండా, నేనూ లేకుండా నా బాబు దిక్కుమాలినవా డయిపోవడం సహించలేక నా హృదయం విలపిస్తోంది. మరో దారి గానక మిమ్మల్ని ఆశ్రయించమని నా బాబుని మీ చెంతకు అర్థిగా పంపిస్తున్నాను. ఈ ఉత్తరంతో మీ గడపలోకి వచ్చిన బాబుని, నా రాజారావుని రిక్తహస్తాలతో తిరిగి పంపరని నాకు గట్టి నమ్మకం. నా కోరిక మన్నిస్తారనే గాఢవిశ్వాసంతో ఆఖరి గడియల్లో మీ పేరే స్మరిస్తూ మరణిస్తాను. మీ శ్రీవారికి నా నమస్కారాలు అందజేయ[illegible]

---

సమాజంలో భాగంగా వ్యక్తి బతుకుతాడు. సమాజానికి కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. వాటికి మించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను వ్యక్తి అనుభవించడానికి పూనుకొంటే సమాజం సహించదు. తప్పొప్పులమాట ఎలా ఉన్నా వ్యక్తికి, సమాజానికి సంఘర్షణ ఏర్పడితే వ్యక్తి నష్టపోవడం అనివార్యం అవుతుంది. కాని మమతానుబంధాలు మాత్రం నశించవు.

---

జైరాజ్




# పెనుముడివేసిన స్నేహ సేదతీరింది

పిల్లలకు, మీకు నా ఆశీస్సులు. కడసారిగా సెలవు కోరుతున్నాను.

ఇట్లు
మీ బాల్యమిత్రుడు,
సుబ్బారావు."

శ్రీమతి రంగధామ్ కన్నులు వర్షిస్తున్నాయి. నిలువెల్లా కంపించిపోతూందామె. ప్రళయం బద్దలైనట్లు ఒక్క కేక వేసిందామె "బాబూ, రాజారావ్!" అరుస్తూనే పరుగెత్తిందామె. మెట్లు దిగుతూ అమాంతంగా బోర్లా పడిపోయింది.

గేటువద్దనుండి ఆమె రాకను గమనిస్తున్న రాజారావు పరుగు పరుగున వెళ్ళి ఆమెను లేవదీశాడు. రాజారావును పెనవేసుకొని భోరున ఏడ్చిందామె. ఈ సందడికి ఇంట్లోని పనివారంతా గుమిగూడారు. ఆమె దుఃఖానికి హేతువేమిటో ఎవ్వరికీ అర్థం కాలేదు. కట్టతెగిన ప్రవాహంలాగ ఉందామె కన్నీరు. "ఊరుకోండమ్మా, ఊరుకోండమ్మా!" అని మాత్రమే అనగలిగారు పనివారూ, వారితోపాటు రాజారావూ. రెప్ప వేయకుండా చూస్తున్నాడు రాజారావు. ఏవో పరిచయరేఖలు ఆమె ముఖంలో దాగిఉన్నాయి. 'ఎవ్వరీమె?' ఊహాకందలేదు రాజారావుకు.


ఓ గంట సేపటికిగాని ఆమె తేరుకోలేదు. ఎక్కిళ్ళు అధికమైతే మంచినీళ్ళిచ్చారు. అప్పటికామె కుదుటబడి "రా నాయనా, లోపలికి రా. అర్జీగా పంపాడా మీ నాన్న నిన్ను?" అంటూ మళ్ళీ బావురు మన్నది. ఎవ్వరికీ ఏమీ పాలుపోలేదు. కొంతసేపటికి ఆమె తమాయించుకుంది.

"బాబూ, నీవు బెడ్డింగు అవీ తెచ్చుకోలేదా?"

"తెచ్చానండి."

"అండీ అనకు, నాయనా. నీ తల్లిగా భావించి

## ఇంకా పొడుగు ఎదగండి



నూతన శాస్త్ర పద్ధతులతో, వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి, ఆరోగ్యవంతులు కండి. స్త్రీ, పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి లేదు. వివరములు ఉచితం.

**TOTAL HEALTH**
**Azad Market (A.P.V.)**
**Delhi-6.**



## క్లియరెన్సు అమ్మకం

కాశ్మీర్ బ్యూటీ ఆర్టు చీరెలు, పెద్ద సైజువి. సరికొత్త అందమైన డిజైన్లు, రంగులలో, స్పెషల్ డీలక్స్ క్వాలిటీ రు. 10/—, 2 చీరెలు రు. 19/—, 3 చీరెలు రు. 27/—, 4 చీరెలు రు. 35/—. ఒక పార్సెలులో రెండు లేక ఎక్కువ చీరెలు తెప్పించుకొనువారికి ఒక బ్లౌజుముక్క, ఒక జత చెవి తమ్మలు (Eartops) ఉచితం.



**L. D. AHUJA & SONS (PRW),**
**Post Box No. 1346, Delhi-6.**



## మరణము



**కుమారి జి. సి. భారతి,** బి. ఎస్‌సి. (మొదటి సంవత్సరము) కె.వి.ఆర్. ప్రభుత్వ స్త్రీల కళాశాల, కర్నూలు, (శ్రీ. జి. సి. రామప్ప, అడ్వొకేటు, అనంతపురం గారి కుమార్తె) 4—12—66 తేదీన రాత్రి 10 గంటలకు స్వర్గస్తురాలైనది.

ఆమె ఆత్మకు శాంతి కలుగు గాక

జె. బాలకృష్ణమూర్తి.


'అమ్మా' అని పిలువు'' అంటూ కళ్ళు నీళ్ళు నింపింది.

"అలాగేనండీ, కాదు ... పొరపాటు ... అలాగే నమ్మా."

మౌనంగా నిట్టూర్చిందామె. "బాబూ, మీ నాన్నగారు ఆఖరిసారిగా ఉపయోగించిన తలగడ ఎక్కడుంది?"

"నా బెడ్డింగులోనే ఉందమ్మా." భక్తిపూర్వకంగా అన్నాడు రాజారావు.

"ఎక్కడుంది బెడ్డింగు?"

"స్టేషనులోనే, క్లోక్‌రూంలో ఉంది."

"సుబ్బయ్యా, వెంటనే నీవు స్టేషనుకు వెళ్ళి బాబుగారి బెడ్డింగు పట్టుకురా. బాబూ, ఆ రసీదేదో వాడికియ్యి. స్టేషనుకి ఫోనులో చెప్పొచ్చులే, వాళ్ళేదైనా అభ్యంతర పెడితే."

సుబ్బయ్య ముందుకు రాగా క్లోక్‌రూం రసీదు చేతికిచ్చాడు రాజారావు.

ఆప్యాయంగా రాజారావుకేసి చూస్తున్నదామె. మాటలు పెగలడం లేదు. రాజారావు పరిస్థితి అంత కన్నా అధ్వాన్నంగా ఉంది. ఏమీ మాట్లాడకుండా తల వంచుకుని కూర్చున్నాడు.

"మీ నాన్నగారి ఉత్తరం చదువు" అంటూ ఇచ్చిందామె.

చదివాడు రాజారావు. తన దైన్యావస్థను తండ్రి వివరించాడు గాని, దానిలో ఈమెను కల్లోలపరిచిన కారణమేమీ కనిపించలేదు. తలెత్తి ఆమెవేపు చూశాడు.

ఒక్కసారిగా ఆమె వదనం గంభీరంగా మారిపోయింది. "అవును బాబూ, అవును. నన్నింత దుఃఖపెట్టిన కారణమేమీ నీ కందులో కన్పించలేదు గదూ! ఆశ్చర్య పడుతున్నావు గదూ! మీ నాన్నగారు నేను నా భర్తతోను, పిల్లతోను సౌఖ్యంగా ఉన్నాననుకొని నన్నాశీర్వదిస్తూ వ్రాశారు. రెండేళ్ళ క్రిందటే నాకు వైధవ్యం ప్రాప్తించింది. నాకు పిల్లల్లేరు. ఏకాకిని. ఆత్మీయుడు వ్రాసిన ఆశీర్వాదాలు నన్నొక్కసారిగా వెక్కిరించాయి. నాకు దుఃఖం పెల్లుబికింది. అంతే బాబూ, అంతే." నిట్టూర్చిందామె. "మీ అమ్మను తలుస్తూ ఉండేవారా మీ నాన్న?"

"తలుస్తూ ఉండడం కాదమ్మా. ప్రతినిత్యం ఆమెను పూజించేవారు. ఆమె ఫోటోముందు చేరి ఆయన కన్నీళ్ళు విడవని రోజు లేదు. నేను చిన్నవాణ్ణి. ఆయన బాధ మొన్న మొన్నటిదాకా నా కేమీ తెలిసేదిగాదు. ఇప్పుడిప్పుడే గ్రహించగలుగుతున్నాను. వారుండగా వారిని ఊరడించే శక్తి నాలో పెరగలేదు. ఇప్పుడు దాని అవసరం లేకుండా చేసి పోయారు." గద్గదంగా పలికాడు రాజారావు.

"నాకు తెలుసు రాజా, మీ అమ్మను ఆయన మరవరని!" కళ్ళు తుడుచుకుందామె. "కొద్ది సేపు నాకు ఆలోచించుకోవడానికి వ్యవధి కావాలి, నాయనా. ఈలోగా నీవు కొంచెం విశ్రాంతి తీసుకో."

"అలాగేనమ్మా" అన్నాడు రాజారావు. 'తన కామె ఏ విధమైన సహాయం చెయ్యాలో ఆలోచించుకుంటుంది కాబోలు, ఆలోచించుకోవద్దూ మరి' అనుకున్నాడు మనసులో.

సుబ్బయ్య రాజారావు బెడ్డింగు తీసికొని సరాసరి ఆమెవద్దకు వెళ్ళాడు.

"సుబ్బయ్యా, ఆ పరుపక్కడపెట్టి బాబును పిలుచుకొనిరా."

"చిత్తం" అంటూ వెళ్ళి రాజారావుతో తిరిగి వచ్చాడు, సుబ్బయ్య.

"కూర్చో, బాబూ. సుబ్బయ్యా, నీవు కిందికి వెళ్ళిపో. నేను పిలిచేవరకూ ఎవ్వరినీ పైకి రానీయద్దు."

అలాగేనంటూ పోయాడు సుబ్బయ్య.

"బాబూ రాజా, నే నొక నిర్ణయానికి వచ్చాను. నా నిర్ణయం రేపు నీకు తెలియవరుస్తాను. ముందు మీ నాన్నగారి తలగడలో మీ అమ్మగారి కడసారి లేఖ ఉన్నదట గదూ, దాన్నిగురించి నీకేమాత్రం తెలియదని మీ నాన్న వ్రాసినదాన్నిబట్టి తెలుస్తూంది. ఆ ఉత్తరం వెదికి తియ్యి."

మారుమాట్లాడకుండా తలగడా వెతికాడు. అందులో ఉన్న కవరు పైకి తీసి ఆమెకు అందించబోయాడు.

"విప్పి చదువు నాయనా."

"అది మా అమ్మ నాన్నకు వ్రాసిన ఉత్తరం గదండీ! నే నెలా చదివేది?" తటపటాయించాడు రాజారావు.

"కనకనే చదువు, నాయనా. నాకూ మరోసారి వినాలని ఉంది."

ఉత్తరం తెరిచిన రాజారావు దానివైపే చూస్తూ ఉండిపోయాడు.

'ఇది అమ్మ పూజనీయులైన నాన్నగారికి వ్రాసిందా!' ఆశ్చర్యపడుతున్నాడు రాజారావు తనలో తాను.

"భయపడకు, నాయనా. చదువు. అందులో దేనికీ చలించవద్దు."

చదవడం ప్రారంభించాడు రాజారావు.

"సుబ్బారావ్!

మరో మాదిరిగా సంబోధించే స్వేచ్ఛనూ, అర్హతనూ కోల్పోయాను. 'గారూ' అని కలిపితే దానిలో కొద్దిపాటి ఈ చనువుకూడా ధ్వనించదు. నీవు దుఃఖిస్తావు. నీ హృదయం నాకు పూర్తిగా తెలుసు. పేరున సంబోధించినందుకు మన్నించు.

నీవు నానుండి తరిమివేయబడ్డావని, నీవు కన్పించకుండా పోయిన కొన్నాళ్ళవరకూ నాకు తెలియదు. ఆడింది ఆటగా పాడింది పాటగా సాగిపోతున్న నా జీవితానికి నీ ఎడబాటుతో దుఃఖమంటే ఏమిటో తెలియ వచ్చింది. ఒకటి రెండు రోజులు ఏదైనా పనిమీద వెళ్ళిఉంటావని నాలో నేను సరిపెట్టుకున్నాను. కాని ఆ తరవాత గాభరా పడ్డాను. అమ్మతో చెప్పాను, నాన్నతో చెప్పాను—సుబ్బారావు కనిపించడం లేదని. వస్తాడులే అని తేలికగా చెప్పారు. పోరు పెట్టాను నీ గురించి ఆచూకీ తీయమని. నాన్న మందలించారు. 'స్నేహితుడి గురించి ఎందుకా బాధ?' అన్నారు. తెగించి చెప్పాను స్నేహితుడే కాదు, సుబ్బారావు నా ప్రేమికుడని. నాన్న కళ్ళలో అగ్నిజ్వాలలు కనిపించాయి. అమ్మ అడ్డుపడి పరిస్థితి విషమించకుండా కాపాడింది. జరిగినదంతా వల్లెవేయడానికి కాదు ఈ జాబు వ్రాస్తూంట. నీవు వెళ్ళిపోయాక జరిగింది నీకు తెలియపరచవలసిన అవసరం ఉంది కనకనే టూకీగా వ్రాస్తున్నాను.

ఎప్పుడూ నాన్న కోపాన్ని చవిచూడని నేను అమ్మ ఒడిలో తలదూర్చి ఘోష పెట్టాను. అమ్మ నన్ను ఓదారుస్తూనే మంచి మాటల్లో చెప్పింది నేను అంత మంచిచెడ్డలు తెలుసుకోకుండా తొందరపడ్డానని.అంతమాత్రంతో నాకుపనిలేదని నీలో ఉన్న మంచితనం అంతటినీ ఏకరువు పెడుతూ, ప్రేమకున్న విలువ, దానికి నీలో ఉన్న అర్హత విశదీకరించాను. క్రొత్తగా అమ్మ ఆమోదించింది నా వాదన. చివరికి విట్టూర్చింది. 'జరిగిపోయిందేదో జరిగి పోయింది. చేయగలిగింది ఏమీ లేదు. అతన్ని మరిచి పోవమ్మా' అని సలహా ఇచ్చింది. అది జరగని పని అన్నాను. అప్పుడు చెప్పింది అమ్మ— మనం ముక్కులు పొడుచుకుంటూంటే నాన్నగారు చాటుగా చూశారట! ఆ వెంటనే కలగజేసుకుంటే రభస అవుతుందని, కుటుంబగౌరవానికి కళంక మేర్పడుతుందని భావిం ఆ తరవాత నీ ఇంటికి వెళ్ళి రివాల్వరుతో నిన్ను చం స్తానని బెదిరించారట! ప్రాణాలమీద ఆశ ఉంటే పదివేలూ లంచంగా పుచ్చుకొని ఈ ఊరు విడిచి పొ పొమ్మంటూ పదివేల రూపాయలు ఎరజూపారట. తన కుటుంబానికి అప్రతిష్ఠ తేవద్దని ప్రాధేయపడ్డారట. ఆ పదివేలూ అయినాకే వదిలి నీవు తక్షణమే వెళ్ళి పోయావట! నా కోపం పరాకాష్ఠ నందుకుంది. 'ఇది ఘోరం, దురన్యాయం, ధనమదాంధత్వం, అధికార దర్పం' అంటూ రకరకాలుగా కేకలేశాను. ఏ రివాల్వ రుతో నిన్ను బెదిరించారో అదే రివాల్వరు తన నుదుటికి గురి పెట్టుకుని ప్రవేశించారు నాన్న. 'లలితా, మరొక్క మాటంటే నీ తండ్రి జీవితం నీ కళ్ళ ముందే ముగుస్తుం'దన్నారు. 'నాన్నా' అంటూ వారి కాళ్ళమీద పడ్డాను. నన్ను లేవనెత్తి, నా కన్నీళ్ళు తుడి చారు. ఆయన కళ్ళలోకూడా నీరు ధారలు కట్టింది.

నాన్న కర్కశహృదయులు కాదు, నీవు నానుండి బహుదూరంగా పోలేవు. మించిపోయింది లేదని నాటికి మౌనం వహించాను. నీమీద విశ్వాసంతో, ఎన్నటి కైనా నీవు తిరిగి వస్తావన్న ఆశతో, తప్పకుండా నేను జయిస్తాననీ, నా ఆశలు ఫలిస్తాయనీ కొన్నాళ్ళపాటు ఊరుకోక తప్పలేదు.

ఇంతలో వచ్చింది ప్రళయం! నేను గర్భవతిగా ఉన్నానని ప్రథమంగా గుర్తించాను. ఏమి చేయడం? ఎందు పోవడం?"


ఇంతవరకూ చదివి ఆగాడు రాజారావు. అతని ముఖం స్వేదబిందువులతో నిండి అతనిలో కలుగు తున్న సంచలనాన్ని సూచిస్తున్నది.

"పైకి చదవలేనమ్మా!" అన్నాడు.

"లోలోపలే చదువుకో, నాయనా!"

తిరిగి ఉత్తరం చదువుకో నారంభించాడు రాజా రావు.

"అమ్మే శరణ్యమనుకున్నాను. అమ్మ తల్లడిల్లి పోయింది. మాతృమూర్తిగా చేయవలసినంతా చేసింది. నాన్న మన వివాహానికి అంగీకరించారు. వెంటనే నీకోసం అన్వేషణ ప్రారంభమయింది. పొంగిపోయాను. కాని విధి బలీయం. నీ జాడ తెలియక నతమతమై పోయారు నాన్న. ఒక పక్క నా కడుపులో రోజురోజుకి పెరుగుతున్న బిడ్డ; మరో పక్క జాడ తెలియకుండా పోయిన ఆ బిడ్డ తండ్రి! సకాలంలో నీవు కలియకపోతే ఎదుర్కోవలసిన క్లిష్టపరిస్థితి!



"మీ కేసు విషయంలో మరేమీ భయపడకండి బల్లగుద్ది మరీ వాదించాగా?"

చిత్రం—ఎ. కోటేశ్వర్ (హైదరాబాదు-౨౯)

'సుబ్బారావ్! తిరిగిరా' అంటూ పత్రిక ప్రకటన ద్వారా కోరారు. మూడు మాసాలు కాలగర్భంలో కలిసి పోయాయి. నీగురించిన ఆశలు అడుగంటి నాగురించిన ఆందోళన ఎక్కువయింది. 'తల్లీ! చిన్నదానివి. నీకు లోకం తెలియదు. తండ్రిగా చెయ్యవలసిందంతా చేశాను. ఫలితం ఆశాజనకంగా లేదు.నన్ను క్షమించమ్మా. గర్భస్రావానికి పూనుకోక తప్పదు. గత్యంతరం కన్పిం చడం లేదు' అన్నారు నాన్న. 'వీల్లేదు, నాన్నా. వీల్లేదు. అటువంటి దుఃస్థితి వస్తే ఆత్మహత్యే నాకు శరణ్యం' అన్నాను. 'నా మాట విను, తల్లీ' అని ప్రాధేయపడ్డారు. మొరాయించాను. నన్ను తీసుకొని మచిలీపట్నం చేరి, అజ్ఞాతంగా జీవితం గడిపారు, అమ్మా నాన్నా. నీకోసం వెదుకుతూనే ఉన్నారు.

ఆ రోజు దుర్దినమో, పర్వదినమో చూసినవారు లేరు. ఆనాడు నా కడుపున పుట్టాడు నీ బిడ్డ. తన రాకతో ఆనందడోలికల్లో ముంచవలసిన రాత వాడి నుదుట లేదు. కన్నతల్లినే కన్నీరు కార్చాను. ఆ గుడ్డులో చిన్ని సుబ్బారావు కనిపించాడు నాకు. నా వేదన గ్రహించ గలవారెవ్వరు?

నా బిడ్డడు సంఘందృష్టిలో అవినీతి దుష్ఫలితం! ఈ సాంఘిక దుష్కార్యాన్ని కప్పిపుచ్చుకోక తప్పదని నా తల్లితండ్రి నాకు బోధపరిచినప్పుడు — నాకూ తెలుసు ఆ మాటల్లోని యథార్థం; కాని – మమత కొంతసేపు ఆరాటపెట్టింది నన్ను. గత్యంతరం లేదు. నా తలి దండ్రులతో ఏకీభవించక తప్పలేదు. ఫలితంగా బందరులో రామానాయుడిపేటలో ఉన్న అనాథ శర ణాలయానికి పయనించాడు నా బిడ్డ రాజారావు పేరుతో. రహస్యంగా మానుండి అందే ధనసహాయంతో ప్రత్యేక సంరక్షణలో బిడ్డడు పెంచబడాలని ఏర్పాటు కావించారు నాన్న.

కడసారిగా బాబుని హృదయానికి హత్తుకొని, ఉవ్వెత్తున కెరటాలతో పొంగుతూన్న మహాసముద్రాన్ని గుండెల్లో ఇముడ్చుకొని, సన్నధారగా మాత్రం కంట వెంట కారుతున్న నీటిని చెరగున తుడుచుకుంటూ, బాబుని పరులకు అప్పగించి, మమత ప్రేరేపించగా, ఘడియ ఘడియకు వెనుదిరిగి చూసుకుంటూ తిరోగ మించాను. తప్పదు మరి."


కుమిలి కుమిలి ఏడుస్తున్నాడు రాజారావు.

"అది ప్రస్తుతం కాదు,నాయనా.గతం! సంవత్సరాల క్రిందటిసంగతి. ఆత్మనిగ్రహంతో చదువుకో. ఉత్తరాన్ని పూర్తిచెయ్యి." హెచ్చరించింది శ్రీమతి రంగధామ్.

ఉత్తరంలో తిరిగి లీనమయ్యాడు రాజారావు. అతని చేతులు గజగజా వణుకుతున్నాయి.

"ఇంటికి తిరిగివచ్చిన తరవాత బలీయమైన కాల

ణాలతో నాకు వివాహం చెయ్యక తప్పదని వాదిం చారు నా తలిదండ్రులు. నేను నిరాకరించినప్పుడు నా బ్రతుకు నిరర్థకమై పోతుందనీ, వారు హతాశులవు తారనీ రకరకాలుగా బోధపరిచి నామీద ఒత్తిడి తెచ్చారు. వివరాలన్నీ ఇక్కడ అనవసరం. బిడ్డడి మీద మమత నన్ను చావనీయకుండా అడ్డుపడుతూంది. అజ్ఞాతంగానైనా వాడిని పెంచి పైకి తేకుంటే వాడేమై పోవాలి? వాడి జన్మతో తలిదండ్రులకు నాపై ఎంత మమత ఉన్నదో గ్రహించగలిగాను. వారి తృప్తికోసం, బాబు క్షేమంకోసం నేను సంఘంలో మచ్చలేని మనిషిగా జీవించక తప్పదనే తోచింది. నా



నిరీక్షణ

చిత్రం—పై. బాలయ్య (చంద్లాపూరు)

పైన తేబడిన ఒత్తిడి, తాకిడికి తట్టుకోలేకపోయాను. ఫలితంగా వివాహితను. క్షమించు. నాడు నీవు నాకు దూరమయ్యావు. నేడు నేను నీకు శాశ్వతంగా దూర మవుతున్నాను.

సుబ్బారావ్! ఏనాటికైనా నీవు కాకినాడ తిరిగిరాక పోవనే నమ్మకంతో ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. వస్తే తప్పక నా మిత్రురాలు రుక్కును కలుస్తావనీ తెలుసు. ఆమెకూడా నీ శ్రేయోభిలాషిణి కదూ! ఆశతో ఆమెకు ఈ ఉత్తరాన్ని ఇచ్చి వెళుతున్నాను. ఏనాటికైనా నీకు ఈ ఉత్తరం అందితే నా కనీసపు కోర్కె తీరుస్తావు గదూ! రాజారావు నీ బిడ్డ. నీ బిడ్డను నీవు తీసుకో. నీ ప్రేమైనా వాడు పొందగలిగితే అదే నాకు పదివేలు. నీ హృదయవైశాల్యమూ నీ వ్యక్తిత్వపు విలువా నాకు తెలుసు. అజ్ఞాతంగా ధ [illegible]యం వాడికి లభించినా వాడి బ్రతుకు చేదని [illegible] తెలుసు. తండ్రిగా వాణ్ణి స్వీకరించి వాడు పెరిగాక తల్లి మరణించిందని చెప్పు. అనాథాశ్రమంలో నీవు వస్తే నిరాటంకంగా బాబుని నీ స్వాధీనం చేయవలిసిందని వ్రాసి ఇచ్చాను. నా కోరిక తీర్చే నిమిత్తం నీవు నీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మనవి. బాబుని నీ మరణించిన ప్రథమ భార్యా పుత్రుడుగా ఒక చిన్న అబద్ధమాడి, ద్వితీయంగా మరో సౌభాగ్యవతిని చేపట్టి సుఖించు. ఇది నా మనవి. నీ నీడ బాబుకి దొరికితే చాలు. అదృష్టహీనుడై అది దొరక్కపోతే నేను ఉండనే ఉన్నాను. సెలవు.

నీ కేమీ కాను, నీ బాబు తల్లిని
లలితను."

ఉత్తరం ముగించిన రాజారావు శిలావిగ్రహంలాగా బిగిసిపోయాడు. సంతత ధారాపాతంగా అతని కళ్ళ నుండి వెల్లువగా ప్రవహిస్తున్న కన్నీరే అతడు విగ్రహం కాదనీ, మనిషనీ తెలియపరుస్తూంది.

శ్రీమతి రంగధామ్ లేచివెళ్ళి ఆప్యాయంగా అతని తల నిమిరారు. కన్నీళ్ళు చీరచెరగుతో తుడిచారు.

"తమకు మా అమ్మ ఎక్కడుందో తెలుసునాండీ? మీరే రుక్కూగారనుకుంటున్నాను." ఆవేదనయుత్వంగా అనేశాడు రాజారావు.

"తెలియదు. . . . విశ్రాంతి తీసుకో నాయనా. ఏవిధంగా నీకు తోడ్పడగలనో నాకే తెలియడం లేదు. ఆలోచిస్తాను. చిన్న పనుంది. వస్తాను. నీ కేమి కావా లన్నా సుబ్బయ్య నడుగు" అంటూ వెళ్ళిపోయిందామె.

ఆ రాత్రి స్వయంగా వడ్డించి లాలించి తినిపించిం దామె. మనస్సులో బాధ అధికంగా ఉన్నా, ఆమె లాల నతో ఏదో తృప్తి, ఏదో అనుభూతి తాను తినేటట్లు చేసింది.

మరునాడు ఉదయం రాజారావు నిద్ర లేచేసరికి సుబ్బయ్య ఎదురుగుండా ఉన్నాడు.

"బాబూ, అమ్మగారు మీకీ తాళాలు అప్పగించ మన్నారు. ఈ ఉత్తరం ఇచ్చారు. అర్జంటుగా పని మీద కాశీ వెళుతున్నారట."

ఆశ్చర్యపోయాడు రాజారావు. ఉత్తరం విప్పాడు.

"చిరంజీవి రాజాకు.

బాబూ!

బాగా ఆలోచించుకొనే ఈ నిర్ణయానికి వచ్చాను. నీ తండ్రి కోర్కెగా కాక, నా హృదయపూర్వకంగా నా యావదాస్తి నీకు వ్రాశాను. వీలునామా ఇనప్పెట్టెలో ఉంది. నిస్సంకోచంగా అనుభవించు. నా కెవ్వరూ లేరు. కాశీ వెళ్ళిపోతున్నాను. వెళ్ళిపోయేముందు చిన్న కోర్కె. తీర్చగలవా? నిన్ను చూడగానే నాలోని పుత్రవాత్సల్యం పెల్లుబికింది. నాలో ఇనుమడించిన ఆశ చిగురించింది. ఒక్కసారి మనస్ఫూర్తిగా 'అమ్మా' అని పిలవగలవా? నేను నీ అమ్మను, లలితను. నీకు దయ కలిగితే రా. స్టేషనులో 12 గంటలవరకూ ఉంటాను."

"అమ్మా!" గట్టిగా అరుస్తూనే పరిగెత్తాడు స్టేషనుకు రాజారావు. ఆరోజు వాల్తేరు ప్లాట్‌ఫారం మీద ఆ తల్లీ కొడుకుల అపూర్వమయిన కలయిక చూడ గలిగిన అదృష్టవంతులెవ్వరో! ★

# పువ్వు-మొగ్గ

## పప్పు కన్నారావు

చిన్నతనం వెళ్ళింది;
ఆనందం పోయింది.

పెద్దరికం వచ్చింది;
ఎద్దు బరువు తగిలింది!

అంటుసొంటులే లేవు
హెచ్చు తగ్గులే రావు.

పూరిపాకలే నావి
చింకిపాతలే మావి!

అందముగా ఎదుగుట,
హాయిగ తిని తిరుగుట,
అందరితో ఆడుట—
అన్ని ఎటుల మరచుట?

అమ్మా! అని పిలిచింది
అమృతమ్ము చిలికింది!

ఆలోచన ఆపాను
అటువైపు చూచాను!

బటానీలు నములుతూ
బంతిలాగు గెంతుతూ,
చేతినిండుగా మట్టి
వచ్చెను మా చిట్టి.

"ఎందుకమ్మ వచ్చావు?
ఏమిటిది తెచ్చావు?"

"పండు, తిను" అన్నది
పాపనే తినిపించాను.

చేయి మెడకు చుట్టింది.
ముద్దులెన్నో పెట్టింది
నవ్వు పూలు చల్లింది!
నా మనసు విచ్చింది!

చిన్నారితో కలిసి నేను
ఎన్నెన్నో ఆడాను.

చిన్నిపాప రూపంలో
చిన్నతనం వచ్చింది! ★